క్లుప్తంగా

గంగిరెడ్డి మృతి తీరని లోటు



గంగిరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: మండలంలోని దొడ్డవెంకటపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గట్లా గంగిరెడి (72) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి పలువురు గంగిరెడ్డి భౌతికకాయానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. పామూరుకు చెందిన గాయకవాడ తిరుపతయ్య(90) అనారోగ్యంతో మృతిచెందగా నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. వెండిదండి వెంకటేశ్వర్‌రెడ్డి, ఉడుముల మధుసూదన్‌రెడ్డి, పిరికిటి వెంకటనారాయణ, గోగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, గాయకవాడ సుభాషిణి పాల్గొన్నారు.

ముగ్గురు పేదలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం చెక్కులు అందజేస్తున్న సభ్యులు

పామూరు: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గురు మహిళలకు మంగళవారం రూ.5 వేల వంతుల ఆర్థికసాయం అందజేశారు. సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, అధ్యక్షుడు వెండిదండి వెంకటేశ్వరరెడ్డిలు అనారోగ్యంతో ఉన్న పామూరుకు చెందిన పాతపాటి రంగమ్మకు, రాచూరి లీలావతి, తాతాయపల్లెకు చెందిన పిడతల అంకమ్మలకు ఆర్థికసాయం చెక్కులు పంపిణీ చేశారు. సంస్థ డైరెక్టర్ పువ్వాడి రాంబాబు, తూరెడ్డి వెంకటేశ్వరరావు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మెడబలిమి మునలయ్య, బీఎస్ రంగారెడ్డి, ముప్పాళ్ల నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు వాడితే చర్యలు



టంగుటూరులో యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై

టంగుటూరు: మోటార్‌సైకిళ్లకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమల్లేశ్వరరావు అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా మోటార్సైకిళ్లకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించి నడుపుతున్న యువకుల వాహనాలను తనిఖీ చేసి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను తీయించివేశారు. అతి వేగంగా వెళుతున్న యువకులను ఆపి వారి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడారు. అనంతరం ఈ చలానా ద్వారా రూ.6,500 జరిమానా విధించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కనిగిరిరూరల్: విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. కొనకనమిట్ల 33 కేవీ కొత్త లైన్ పనుల్లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చల్లగిరగలా వారిపల్లి, గడ్డమీదపల్లి, కొత్తపల్లి, నందనమారెళ్ల గ్రామాలకు సరఫరా నిలిపివేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

అడుగుకో గుంత..తీరని చింత



మర్లపాడు ప్రభుత్వ పాఠశాల సమీపంలో బురదమయమైన రోడ్డు



తహసీల్దార్ కార్యాలయం నుంచి టంగుటూరు సెంటర్ వరకు గుంతలమయమైన రోడ్డు



టంగుటూరు నడిబొడ్డున ఎస్సీ కాలనీలో రోడ్డు దుస్థితి

- చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బురదమయం
- వర్షాల సమయంలో వాహనదారుల ఇక్కట్లు
- రోడ్ల మరమ్మతులను పట్టించుకోని పాలకులు
- పైపై ప్యాచ్ వర్క్‌లు చేసి జేబులు నింపుకుంటున్న కాంట్రాక్టర్లు

టంగుటూరు:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లకు గ్రహణం పట్టింది. 2025 సంక్రాంతి నాటికే రోడ్లను అద్దాల్లా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికారు. కానీ క్షేత్రస్థాయిలో రోడ్ల పరిస్థితి అత్యంత అధ్వానంగా తయారైంది. కనీస మరమ్మతులు కూడా లేకపోవడంతో ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు బురదమయంగా మారాయి. గుంతల్లో వర్షం నీరు నిలవడంతో ప్రయాణం సాగించాలంటే నరకప్రాయంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు.

ప్రజల అవస్థలు పట్టించుకునేదెవరు..?

మండలంలోని రెవెన్యూ కార్యాలయం నుంచి టంగుటూరు సెంటర్‌వరకు, టంగుటూరు నుంచి వెలగపూడి, ఆలకూరపాడు, పొందూరు నుంచి కొణిజేడు, ఎం నిడమానూరు నుంచి మర్లపాడు, మర్లపాడు నుంచి కొణిజేడు రోడ్లు గుంతలమయంగా మారి ఈ మార్గాల్లో ప్రయాయమంటేనే జంకుతున్నారు. వర్షం కురిస్తే ఈ రోడ్లలోని గుంతల్లో నీరు నిలిచి ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. ఆ రోడ్లలో ప్రయాణం చేయాలంటే వాహనదారులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. టంగుటూరు నుంచి రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలకు వెళ్లే దారిలో పడిన గుంతలు వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వర్షం కురిస్తే ఆ గుంతల్లో నీరు నిలిచి ప్రయాణమంటేనే జంకే పరిస్థితి నెలకొంది. ఇటీవల ఆ గుంతల్లో జారి పడి పలువురు గాయాలపాలయ్యారు. గుంతలు పడిన రహదారులకు ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్లకు చిన్న చిన్న ప్యాచ్ వర్క్‌లు చేసి బిల్లులు చేసుకుంటూ కాంట్రాక్టర్ల నింపుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రహదారులను నిర్మించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

మంత్రి స్వగ్రామానికే నిధులన్నీ..

వాస్తవానికి మంత్రి స్వగ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ అవసరం లేదు. కూతవేటు దూరంలో బాపూజీ కాలనీలో 33 కేవీ సబ్‌స్టేషన్ ఉంది. కానీ రూ.3 కోట్లతో నూతన సబ్‌స్టేషన్ నిర్మించారు. అలాగే ఒక్క తూర్పునాయుడుపాలెం గ్రామానికి రూ.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నూతన్ విద్యుత్ స్తంభాలు నిర్మించారు. ఒక పక్క నియోజకవర్గంలో ఎన్నో గ్రామాల్లో డ్రైనేజీలు లేక వర్షం నీరు చేరి ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయి. అయితే ఆ రోడ్లను గాలికొదిలేసి కేవలం మంత్రి స్వగ్రామానికే కోట్లాది రూపాయలు ఖర్చు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నారు.

గుంతల రోడ్లతో నరకయాతన



గుంతలు పడిన రోడ్లలో ప్రయాణం చేయాలంకే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మా బాధలు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. వర్షాల సమయంలో ఆ గుంతల్లో నీరు నిలిచి ప్రయాణానికి ఏమాత్రం అనుకూలంగా ఉండటం లేదు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలి.

– దేవరపల్లి వరుణ్, టంగుటూరు

ఆర్‌ఎంపీలకు నోటీసులు

సాక్షి ఎఫెక్ట్..

కొండపి: కొండపిలో ఆర్‌ఎంపీ క్లినిక్‌లను కార్పొరేట్ వైద్యశాలలను తలదన్నేలా ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్ లలో ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా అన్ని రోగాలకు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఈ క్రమంలో ఆర్‌ఎంపీల బాగోతాన్ని మంగళవారం సాక్షిలో 'కాసుల కోసం కక్కుర్తి'అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పీహెచ్‌సీ వైద్య సిబ్బంది మండలంలోని అన్ని ఆర్‌ఎంపీలకు నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామీణ వైద్యులుగా కొనసాగుతున్న ఆర్‌ఎంపీల వద్దకు వచ్చే రోగులకు ప్రాథమిక వైద్యం మాత్రమే నిర్వహించాలని తదుపరి వైద్యం కోసం దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు రోగిని పంపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులను అడ్మిట్ చేసుకొని ఎక్కువ ప్రభావం కలిగిన మందులు యాంటీబయాటిక్స్ వాడకుండా ఉండాలని, జ్వరాలు కానీ అసాధారమైన వ్యాధులతో రోగులు వస్తే సంబంధిత ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో పెట్లూరు వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక, ఎంపీహెచ్‌ఈఓ ఏడుకొండలు, లక్ష్మీనరసింహం, కాంతారావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్‌ఎంపీలకు నోటీసులు అందజేస్తున్న పెట్లూరు పీహెచ్ సీ సిబ్బంది

నోటీసులు సరే చర్యలు ఏవి?

ఇటీవల తనిఖీల్లో ఓ ఆర్‌ఎంపీ క్లినిక్‌లో స్టెరాయిడ్స్, కాలం చెల్లిన సెలైన్ బాటిల్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓకే చిక్కగా ఇప్పటివరకు ఆ క్లినిక్ నిర్వాహకుడుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోకుంటే మిన్నకుంటే ఆర్‌ఎంపీలు నోటీసులను లెక్క చేస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు



విద్యుత్ స్తంభాన్ని ఢీకొని నిలిచిన కారు

పామూరు: కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటన స్థానిక విరువూరు రోడ్డులో మంగళవారం జరిగింది. ఓ యువకుడు ఉదయగిరి వైపునకు కారులో వెళ్తుండగా విరువూరురోడ్డులో కారు అదుపుతప్పి ముందుకు దూసుకుపోయి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొని ఆగిపోయింది. ఘటనలో స్తంభం, కారు ముందుభాగం దెబ్బతినగా అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

వైద్యుల సమ్మెతో రోగుల అవస్థలు



ఆస్పత్రిలో వైద్యుల కోసం ఎదురుచూస్తున్న రోగులు

సీఎస్‌పురం(పామూరు): డిమాండ్ల పరిష్కారం కోరుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు అత్యవసర సేవలను సైతం బహిష్కరించడంతో మంగళవారం వైద్యశాలలు ఖాళీగా దర్శనమిచ్చాయి. వైద్యుల సమ్మె విషయం తెలియని రోగులు ఆస్పత్రులకు వచ్చి అవస్థలు పడ్డారు. సీఎస్‌పురం ప్రాథమిక వైద్యశాలకు వైద్యంకోసం వచ్చిన రోగులు కొంతసేపు వైద్యశాల ఆవరణలో వేచిచూసి ఆతరువాత వైద్యశాలలో ఉన్న స్టాఫ్‌నర్స్, ఫార్మసిస్ట్ మొదలైన వారి దగ్గర పాత మందుల ఓపీలు చూపించి సాధారణ వ్యాధులకు మందులు తీసుకుపోయారు.

డయాలసిస్ కేంద్రం పేదలకు వరం

కనిగిరిరూరల్: డయాలసిస్ కేంద్రం పేదలకు వరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చికిత్స పొందుతున్న కిడ్నీ బాధితులకు సకాలంలో వైద్యం సక్రమంగా అందుతుందా, మందులు సకాలంలో ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోగులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. రోగుల పట్ల ప్రేమానురాగాలు, ఆప్యాయతతో మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో గుడ్‌హెల్ప్ సంస్థ డైరెక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.



డయాలసిస్ కేంద్రంలో రోగులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఇఫార్



పీసీపల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

పీసీపల్లి: కూటమి ప్రభుత్వం అధికారంలో దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు పరాకాష్టకు చేరాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కక్ష సాధింపుల్లో నేపథ్యంలో కార్యకర్తలకు అండగా ఉండేందుకే పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్‌లో నమోదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, మైలా కొండయ్య, మూలె రమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పరిమి వెంకట్రావు, నల్లగంగుల శ్రీను, మూలె రాజశేఖరరెడ్డి, షేక్ నజీర్, మండల నాయకులు యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, శీలం సుదర్శన్, పరుచూరి రమేష్, ఉండేల వెంగళరెడ్డి, పాతకొట్టు పిచ్చిరెడ్డి, వెలుతుర్ల నాగిరెడ్డి, నడికొట్టు వెంకట్రావు, అత్తాల ఇస్సాక్, పులి రవి, పెరికల వెంకటేశ్వర్లు, తోడేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



వేములపాడులో కార్యకర్తలతో మాట్లాడుతున్న విజయభాస్కర్‌రెడ్డి

హనుమంతునిపాడు: పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేద్దామని వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కాల విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేములపాడు, పెద్దగొల్లపల్లి గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. పార్టీ అధిష్టానం కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండేందుకే డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కార్యకర్తలు కలిసికట్టుగా గ్రామాల్లో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సానికొమ్ము వెంకటస్వామిరెడ్డి, విశ్రాంతి ఎంఈఓ సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, మద్ది తిరుపతయ్య, కె.వెంకట కాశయ్య పాల్గొన్నారు.

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్ష



కొండపిలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై



కంభం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై

కొండపి: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల సమయంలో ప్రాణాలకు రక్షగా ఉంటుందని ఎస్సై ప్రేమ్‌కుమార్ అన్నారు. స్థానిక గురుకుల పాఠశాల సమీపంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించి హెల్మెట్ లేకుండా వెళుతున్న ద్విచక్రవాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ అతివేగం వల్లే ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఏఎస్సై అంకారావు, కానిస్టేబుళ్లు సురేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై ఎం మాధవరావు సూచించారు. మండల పరిధిలోని కంభం కనిగిరి రహదారి, వేములపాడు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు.

ధరలపై పొగాకు రైతుల ఆందోళన

టంగుటూరు: పొగాకు వేలంలో వ్యాపారుల మాయాజాలంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొగాకు గరిష్ట ధరలు ఈ మధ్య పెరిగినా వ్యాపారులుకేవలం ఒకటి అరా బేళ్లకు మాత్రమే గరిష్ట ధర ఇచ్చి మిగిలిన బేళ్లకు ధరలు తగ్గిస్తున్నారని రైతులు వాపోతున్నారు. మంగళవారం జరిగిన వేలంలో పొందూరు గ్రామానికి చెందిన రైతులు1253 బేళ్లను తీసుకురాగా 1121 బేళ్లను కొనుగోలు చేసి 132 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.331, కనిష్ట ధర రూ.100, సరాసరి ధర రూ.238.54 పలికింది.

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో 1118 బేళ్లను కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెం పెద్దకండ్లగుంట గ్రామాల చెందిన 1279 బేళ్లను తీసుకురాగా 161 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.330, కనిష్ట ధర రూ.90, సరాసరి ధర రూ.236.33గా నమోదైంది.



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

వాహనాల విస్తృత తనిఖీ

కనిగిరిరూరల్: పట్టణంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరాం, హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిని, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వారిని పట్టుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వాహనదారులకు జరిమినా విధి,చారు.



పెదయిర్లపాడులో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



పామూరు: విశిష్ట అలంకారములో వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి



పామూరు: మహిషాసుర మర్దని అలంకారంలో వాసవీమాత ఉత్సవమూర్తి



నాగిరెడ్డిపాలెంలో దుర్గాదేవి అవతారంలో అమ్మవారు



మర్రిపూడి శివాలయంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



సీఎస్‌పురంలో దుర్గాదేవిగా పెద్దమ్మ అమ్మవారి మూలవిగ్రహమూర్తి

కాపాడమ్మా.. కనకదుర్గమ్మా..!

దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 9వ రోజు మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వల్లూరులో దుర్గాదేవిగా వల్లూరమ్మ



పామూరు: దుర్గాదేవిగా మహాలక్ష్మి అమ్మవారు



దుర్గాదేవి అలంకరణలో కామేపల్లి పోలేరమ్మతల్లి



భైరవకోనలో దుర్గాదేవిగా త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు